# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



దేవరకొండ మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, తెలంగాణ రాష్ట్రంలోనే వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గం, దేవరకొండ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కోరారు. ఆయనతోపాటు నల్లగొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 17, జూన్ 2024 పేజీలు - 8


# నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా సి.నారాయణరెడ్డి బాధ్యతల స్వీకరణ

*నల్గొండ జిల్లా బ్యూరో*



శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయగా నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న దాసరి హరిచందన బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నూతన జిల్లా కలెక్టర్‌గా సి. నారాయణరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. నూతన కలెక్టర్‌కి స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో రవి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులు పుష్పగుచ్చాల్లు అందజేసి స్వాగతం పలికారు. నూతన కలెక్టర్‌కి స్వాగతం పలికిన వారిలో సమాచారశాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ భూమయ్య, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, మిషత్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతిలాల్, జిల్లా కలెక్టర్ సిసిలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూడో నక్సలైట్ల ముఠాను అరెస్ట్ చేసిన జిల్లా పోలీస్ : జిల్లా ఎస్పీ చందనా దీప్తి

*నల్గొండ జిల్లా బ్యూరో*



ఘణపురం గ్రామ శివారులో గల పెద్దమ్మ తల్లి గుడి శుభ్రం చేయడానికి వెళ్లిన తోటకూరి పెద్ద వెంకటయ్యకు గుడిలో ఒకవైపు మూలకు 3 తుపాకులు కనిపించగా అతటు అట్టి సమాచారం పోలీసులు ఇవ్వగా పోలీసులు 3 తుపాకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడ జరిగింది. విచారించగా తోటకూరి శేఖ ర్ ఇట్టి తుపాకులను దాచాడాని సమాచారం తెలియడంతో అతడిని ఆదివారం నాడు అంగడపేటలో పట్టుబడిచేసి విచారించగా ఇతను గతంలో తుపాకులు కలిగి ఉండి హాలియా పోలీస్ స్టేషన్‌లో కేసులో జైలుకు వెళ్లడం జరిగింది. ఇతనికి మిర్యాలగూడ జైలులో రమేష్ అనే వ్యక్తితో పరిచయడం ఏర్పడి వాళ్లు బయటికి వచ్చి తర్వాత ఎలాగైన జీవింతంలో తొందరగా స్థిరపడాలనే ఉద్దేశంతో మహబూబాబాద్ జిల్లాకు చెందినటువంటి లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు కలిసి సూడో నక్సలైట్లుగా మారి తుపాకులను ధరించి ధనవంతులను, మైనింగ్ వ్యాపారులను, రియల్ ఎస్టు వ్యాపారులను అదేవిధంగా రోడ్డుపై వెళ్లే వాహనాలు ఆపి తుపాకులు చూపించి భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేసేవారు. ఈ తుపాకులు పెద్దగా ఉన్నాయని భావించి వాటొతో పాటు పిస్టల్ లాంటి చిన్న చిన్న తుపాకులను ఉంటే సులువుగా కనపడకుండా పట్టుకెళ్ల వచ్చునని, అట్టి పిస్తల్ కొనుగోలు కోసం అన్వేషిస్తున్న క్రమంలో ఈ రోజు అంగడిపేటలో శంకర్‌ను పట్టుబడినాడు. ఇతని సమాచారం మేరకు మిగతా వారిని హైదరాబాదులో పట్టుబడినారు. ఎవరైనా అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం నేరం కావున ఎవరైన ఎలాంటి బెదిరింపులకు పాల్పడిన, ఇతరులను బెదిరించే విధంగా ఆయుధాలు కలిగి ఉన్న వారిపై చట్టరిత్యీ

మిగతా 2లో

# సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవార్ బాధ్యతలు స్వీకరణ



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లాకు 7వ కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ తేజర్ నందలాల్ పవర్, ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10ః30నిలకు నూతన కలెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టారు. నూతన కలెక్టర్‌కి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, ఏఓ సుదర్శన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణ మార్గము పరిశీలించిన ఆలయ ఈవో



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదాద్రి ఆలయ ఈవో భాస్కర్ రావు, ఆలయ అధికారులతో కలసి గిరి ప్రదక్షిణ మార్గము పరిశీలించారు. నారసింహుడి, జన్మ నక్షత్రం స్వాతి రోజున, గిరి ప్రదక్షిణ మొక్కు తీర్చుకొనేందుకు, వివిధ ప్రాంతాల్లోని భక్తులు, ఎంతో ఆసక్తి చూపుతారు, భక్తులలో నమ్మకం, విశ్వాసం మరింత పెంచేందుకు విస్తృత ప్రచారం చేయనున్నట్లు, ఆలయ ఈవో భాస్కర్ రావు, వెల్లడించారు. ఈనెల18న యాదాద్రిలో సామూహిక యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపట్టనున్నారు. యాదాద్రి పుణ్యక్షేత్రంలో నారసింహుడి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా ఈ నెల 18న ఉ. 6గం. కొండ కింద వైకుంఠ ద్వారం వద్ద వందలాది మంది భక్తులతో సామూహిక గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు.

# ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని శాలిగౌరారంలోని వారి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలో నెలకొని ఉన్న సమస్యలను వారికి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు పన్నాల మల్లారెడ్డి, జహంగీర్, సాయి పాల్గొన్నారు.



సూర్య



## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన పలువురు





అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః త్యాగానికి ప్రతీకగా ఇస్లాం మతస్తులు జరుపుకునే పవిత్ర పండుగ, బక్రీద్ సందర్భంగా నల్గొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐసెట్‌లో 62వ ర్యాంక్ సాధించిన త్రివేణి కళాశాల విద్యార్థిని

### అభినందించిన చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థిని వీరంరెడ్డి చందన ఐసెట్‌లో 62వ ర్యాంక్ సాధించడం పట్ల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిని అభినందించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివ, అధ్యాపకులు కాశయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, సాజిద్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆశీస్సులను అందుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని నాగిరెడ్డిపల్లి గ్రామములో వెలసిన రేణుక ఎల్లమ్మ మరియు మల్లిఖార్జున స్వామి పండుగను ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ ప్రజలతో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కూడ పాల్గొన్ని అమ్మ రేణుక ఎల్లమ్మ మరియు మల్లిఖార్జున స్వామి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు రేణుకా ఎల్లమ్మ మరియు మల్లిఖార్జున స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై నిండుగా ఉండాలని కోరుకున్నట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో కాంగ్రేస్ సీనియర్ నాయకులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చుక్క స్వామి,ఎంపిటిసి పాశం శివానంధ్,చిక్క వెంకటేశం తదితరులు పాల్గోన్నారు.

## సమాజ సేవలో దూసుకపోతున్న వాసవీ క్లబ్ విజయం

### ఒకేసారి వేర్వేరుగా భారీ సేవా కార్యక్రమాలు





కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : వాసవీ క్లబ్ విజయం సమాజ సేవలో దూసుకపోతున్ననది. ఒకేసారి వేర్వేరుగా భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహించి తమకు తామే పోటీ అని చాటుకున్నారు. కోదాడ, బేతవోలు వాసవీ మాత ఆలయాల్లో సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు. కోదాడ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులకు 100 నోట్‌బుక్స్, 40 కంబాక్స్‌లు అందజేశారు. స్కూల్‌లో, బ్రహ్మం గారి గుడిలో 1000 లీటర్ల ట్యాంకులు 2 అందజేశారు. బీదలకు 7 గొడుగులు, 5 ముసలివాళ్లకు స్టిక్స్ అందజేశారు. రంగా థియేటర్ సెంటర్‌లో కానిస్టేబుల్‌కు టవల్, మాస్కులు అందజేశారు. కొత్తగా 10 మంది సభ్యులను చేర్చుకున్నారు. ఒకరు నేత్రదానానికి ముందుకు వచ్చారు. వాసవీ క్లబ్ విజయం ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్, యాదా కిరణ్, ప్రభాకర్, గరిణె శ్రీనివాసరావు, వంగవీటి గురుమూర్తి, పబ్బా గీత, చల్లా లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్ బాబు, జగిని ప్రసాద్, పైడిమర్రి సతీష్, ఓరుగంటి రమాదేవి, యాదా రాణి, మంజుల, కవిత, మధు, సోమేశ్వరరావు, అశోక్, జి లక్ష్మణరావు, రంగా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా పిట్టల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆదివారం స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్,స్థానిక జెడ్పిటీసీ గోలి ప్రణీతపింగల్ రెడ్డి దంపతుల సమక్షంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు ఘనంగా నిర్వహించారు. గోలి ప్రణీతపింగల్ రెడ్డి పిట్టల శ్రీనివాస్ చేత కేక్ కట్ చేయించి శాలువతో ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్,గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్,నాయకులు నెల్లుట్ల సుధాకర్,లోకదాసు ఉప్పలయ్య,పాముకుంట్ల రామాంజనేయులు,పిట్టల వెంకటేష్,శ్రీధర్,జంగయ్య గౌడ్,ఆకుల రఘు,మంచాల నరహరి,మంచాల కుమార్,రాగిరి సంతోష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గోన్న కప్పుర ప్రసాద్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ జర్నలిస్టు యూనియన్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య మాతృమూర్తి తశదిన కర్మలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పుర ప్రసాద రావు పాల్గోన్ని తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచినారు. వీరితో పాటు యూనియన్ ప్రదాన కార్యదర్శి బింగి స్వామి,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య,యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబ,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,మహబూబాద్ జిల్లా అధ్యక్షులు సతీష్,ఆలేరు మండల అధ్యక్షులు చింతకింద వెంకటేశ్వర్లు,ప్రదాన కార్యదర్శి గంగాధరి,రాజపేట మండల కోశాధికారి కునుకుంట్ల శేఖర్,జర్నలిస్టులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## ఈద్‌గా మైదానంను పరిశీలించిన మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం భువనగిరి పట్టణంలో ఈద్‌గా మైదానంలో జరుగుతున్న పండుగ పనులను భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు మరియు అంజుమాన్ కమీటి అధ్యక్షులు ఎంఎ రహీంతో కలసి చేస్తున్న పనులను పరిశీలించినారు.

## సూడో నక్సలైట్ల ముఠాను అరెస్ట్ చేసిన జిల్లా పోలీస్

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కేసును చేధించుటకు దేవరకొండ డిఎస్‌పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినటువంటి ప్రత్యేక బృందం అయినటువంటి కొండమల్లేపల్లి సిఐ కె. ధనుంజయ్, గుడిపల్లి యస్ ఐ డి. నర్సింహులు, సిబ్బంది, హేమూ నాయక్, సత్యనారాయణ, హట్టి నాయక్, కొండల్, భాస్కర్, మహేష్, గురువ రెడ్డి, లాలూ నాయక్‌లను ప్రత్యేకంగా నల్గొండ ఎస్పీ అభినందించడం జరిగింది.

## వాసవి క్లబ్ డాన్ టు డస్క్ సేవా కార్యక్రమములు

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃవాసవి క్లబ్ యాదాద్రిభువనగిరి జిల్లా డాన్ టు డస్క్ సేవా కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని హైద్రాబాద్ చౌరస్తా వద్ద జైని మల్లయ్య బార్య సునంధ జ్ఞానపకార్ధం వారి కుటుంబ సభ్యుల సహకారంతో బస్ సెల్టర్‌ను ఏర్పాటు చేసారు. అయ్యప్ప దేవస్థాన గోశాలకు వాటర్ ట్యాంక్,భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వాటర్ ట్యాంక్,బాగాయత్ పాఠశాలలోని పేద విద్యార్దులకు నోట్ పుస్తకాలు అందజేసారు. ఈ కార్యక్రమములో గంప శ్రీనివాస్,ఓరుగంటి రమేష్,మంచాల ప్రభాకర్,బల్లి సోమశేఖర్,పాలకూర్తి వేణుమాధవ్,జీడిగం లక్ష్మయ్య, సగ్గుల చంద్రశేఖర్,సోమ బనారస్,మిత్తింటి భాస్కర్,పద్మాల ప్రభాకర్, తాటిపల్లి రవీందర్,కొడితాల కరుణాసాగర్,దేవా,రఘు,బాలేష్,మోహన్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః ఆదివారం నాడు కొండమల్లేపల్లిలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం నాడు సుమారు మధ్యాహ్నాం 2 గంటల సమయంలో ఒక బొలెరో ట్రాలీ వాహనంలో అక్రమంగా 50 బస్తాలు పీడిఎస్ రైస్ రవాణా చేయుచుండగా కొండమల్లేపల్లి సెంటర్లో నేనావత్ చిరంజీవి అను వ్యక్తిని బియ్యంతో సహా పట్టుకొని కేసు నమోదు చేసి బియ్యాన్ని సీజ్ చేసి తదుపరి విచారణ జరుగుతుందని ఎస్సై రామ్మూర్తి తెలపడం జరిగింది.

# ఆవులను క్రూరంగా తరలిస్తున్న డీసీఎం స్వాధీనం

## గోశాలకు తరలించిన పోలీసులు





కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః క్రూరంగా ఆవులను తరలిస్తున్న డిసిఎంను ఆదివారం నాడు ఉదయం 6 గంటల సమయంలో కొండమల్లేపల్లి చౌరస్తాలో పెట్రోలింగ్ చేస్తుండగా ఒక డిసిఎం వాహనంలో నిడమనూరు గ్రామంకు చెందిన చెరుకుపల్లి సతీష్ తండ్రి ముత్తయ్య గ్రామం అను అవ్యక్తి 12 ఆవులను కట్టేసి క్రూరంగా నీళ్లు మరియు ఆహారం పెట్టకుండా డిసిఎంలో కుక్కి హైదరాబాద్‌కు రవాణీ చేయుచుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేయడం జరిగింది. తరువాత పశువులను గోశాలకు తరలించడం జరిగిందని ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతుందని ఎస్సై రాంమూర్తి తెలిపారు.

## పెద్దతండాలో శ్రీ ఆర్కె ఆసుపత్రి ఆద్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

తుర్కపల్లి మేజర్న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించడబుతున్న ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రి శ్రీ ఆర్కె ఆసుపత్రి అధినేత డాక్టర్ రాజ్ కుమార్ ,చావా ఫౌండేషన్ ఆద్వర్యంలో మండల పరిదిలోని పెద్దతండాలో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో బిపి,షుగర్,ఎముకలకు సంబందించిన బిఎండి పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేసారు. ముందుగా డాక్టర్ రాజ్‌కుమార్ మాటలాడుతు వివిధ రోగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ఉచిత శిబిరంనకు సుమారుగా 150 మంది పరీక్షలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ అశ్లేష పాల్గోన్ని పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ బాలు నాయక్ పాల్గోన్నారు.




# బాప్తీస్మము అందుకుంటున్న విశ్వాసి కృష్ణవేణి



భువనగిరి(ఆలేరు) మేజర్న్యూస్ఃప్రభువైన యేసుక్రీస్తు నామమున ఆదివారం ఆలేరు కేంద్రంలోని ఐపిసి చర్చిలో విశ్వాసి కృష్ణవేణి బాప్తీస్మము ను పాస్టర్ జీవరత్నం చేతుల మీదగా తీసుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవంను పూర్తిగా అందుకున్న కృష్ణవేణి మాటలాడుతు ప్రభువు నామమున తన జీవితాంతము వరకు ప్రభు సేవలో జీవిస్తు,అన్యులకు సువమాతృకతను చూపిస్తు,ప్రభు రక్షణ మార్గం వైపుకు వారిని తొడుకొని రాగలను అని తెల్పారు. ఈ రోజు తన జీవితంలో మరచిపోని రోజు అని అనందంను వ్యక్త పరిచినారు. ఈ బాప్తీస్మ కార్యక్రమములో పలువురు ప్రభు సేవకులు పాల్గోన్నారు.

## ఆగష్టు 10, 11న

# వినియోగదారుల సంఘాల రాష్ట్ర కమిటీ సమావేశం

## వినియోగదారుల సంఘాల రాష్ట్ర నాయకులు ఏలే వెంకటేశ్వర్లు




నాగార్జునాసాగర్ మేజర్ న్యూస్ః తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ హిల్ కాలనీ యూత్ హాస్టల్ ఆదివారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి క్యాట్కో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల గౌరీ శంకర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రంలో రైతు వినియోగదారుల సంఘాలు, మహిళా వినియోగదారుల సంఘాలు, వృద్దులు వికలాంగుల వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి వాళ్లలో చైతన్యం తీసుకువచ్చి గ్రామస్థాయిలో వినియోదారుల సంఘాలను బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానించడం జరిగింది. ఆగష్టు 10,11న నిర్వహించే రాష్ట్రస్థాయి దశాబ్ది ఉత్సవాల నిర్వహించాలనే ధ్యేయంతో క్యాట్కో రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు బాధ్యతలను అప్పగించారు. ప్రతి ఒక్క వినియోగదారుల సంఘం నూతన వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఆగష్టు 10,11 తేదీలలో రాష్ట్ర స్థాయిలో వినియోగదారుల సదస్సు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాలకు గాను రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉన్నారని తెలిపారు. సమావేశంలో క్యాట్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సంపత్ కుమార్, రాష్ట్ర నాయకులు అన్నెబోయిన మట్టయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఎస్. రమేష్ బాబు, సిహెచ్ గురవయ్య, పి.సోమయ్య, షేక్ సైదా, కడారి వెంకటేష్, ఎండి ముస్తఫా, ఎండీ నజీర్ పాష, కట్ట మనోహర్ పాల్గొన్నారు.

# సామాజిక సేవలో వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల అగ్ర స్థానంలో ఉండాలి : శారద

మునగాల,మేజర్న్యూస్: సామాజిక సేవలో వాసవి క్లబ్ గ్రేటర్, కేసిజిఎఫ్ ఫ్యామిలీ స్టార్ మునగాల అగ్ర స్థానం లో ఉండాలని వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ డైరక్టర్ మల్టిపుల్ మిత్తంటి శారద అన్నారు. ఆదివారం మునగాల లో వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్‌లో భాగంగా వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల,కేసిజిఎఫ్ ఫ్యామిలీ స్టార్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. మండల కేంద్రం లో వృధ్ధులకు చేతి కర్రలు,విద్యార్థులకు పుస్తకాలు,నేత్ర అవయవదాన పత్రాల సేకరణ, పోలీసులకు మాస్కుల పంపిణీసభ్యత్వాల సేకరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో రీజినల్ చైర్మన్ గుండా సుధా మాధురి,ఐపిసి గుండా ఉపేందర్, ఆర్ఎస్ సోమ పద్మ,జడ్‌సీ వనమా అనురాధ,ఆర్ఈసీ బిక్కుమళ్ళ లక్ష్మీ, వాసవి క్లబ్ మునగాల మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠకుమార్,తోట రమాదేవి,దేవరశెట్టి శ్వేత, చిల్లంచర్ల సమత,ఆర్వపల్లి ప్రవీణ్, కందిబండ సంతోష్,వంగవీటి గురుమూర్తి,కందిబండ సత్యనారాయణ,పివిడి ప్రసాద్,వాసా శ్రీనివాసరావు, పెనుగొండ వెంకట చలపతి,గన్నవరపు వెంకన్న,చక్క కిషోర్,నల్లపాటి నాగరాజు, కందిబండ మంగేష్,తోట అజయ్,బ్రహ్మదేవర అఖిల్,రాయపూడి వెంకటేష్,యాద సతీష్,యాదా సంపత్,అద్దంకి నరేష్ ఆర్య వైశ్య పెద్దలు పాల్గొన్నారు.

# నూతన రెస్టారెంట్‌ని ప్రారంభించిన సూర్యాపేట డిఎస్పీ





చివ్వెంల, మేజర్న్యూస్ : ప్రయాణికులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూర్యాపేట డిఎస్పీ జి. రవి పేర్కొన్నారు. మండల పరిధిలోని అక్కలదేవిగూడెం శివారులో 365 బీబీ జాతీయ రహదారి వెంబడి శ్రీ తిరుమల ఫ్యామిలీ ఏసీ రెస్టారెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. రహదారి వెంట ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆహార భద్రత నియమాలు పాటించి వినియోగదారుల మన్ననలను పొందాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. హోటల్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రతతో పాటు రహదారిపై వాహనాల రద్దీకి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి వెంట హోటల్ ఉన్నందున ప్రమాదాలు, చోరీలు జరిగే అవకాశం ఉన్నందున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని యజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ వై సురేందర్ రెడ్డి, హోటల్ యాజమాన్యం దాశ్యం శ్రీనివాస్, ఖమ్మంపాటి శ్రీనివాస్ గౌడ్, లీలావతి, ఉమాదేవి, సిరి, రమ్య, శ్రీసౌమ్మ, శ్రీ వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మాస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు.

సూర్య



# అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో తమను గెలిపించండి

## అర్బన్ బ్యాంకు చైర్మన్ అభ్యర్థి తడక రమేష్

### ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో తమ ప్యానెల్‌ను గెలిపించాలని అర్బన్ బ్యాంక్ చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ అన్నారు. ఆదివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో భాగంగా తడక రమేష్ ప్యానెల్ సంబంధించిన సభ్యులు మార్కండేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు.ఓటర్ల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా తడక రమేష్ మాట్లాడుతూ తనను తన ప్యానల్ సభ్యులను గెలిపిస్తే అర్బన్ బ్యాంక్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవ కుమార్, నాయకులు డాక్టర్ సీత సత్యనారాయణ, రాపోలు శ్రీనివాస్, ప్యానల్ సభ్యులు కర్నాటి భార్గవి, ఏలే హరి శంకర్, కొంగరి వెంకటేష్, కొండమడుగు ఎల్ల స్వామి, రాపోలువేణు, విడం జయప్రకాష్, తదితరులు ఉన్నారు.

## సకాలంలో వర్షాలు కురవాలని కిష్టాపురంలో

# గ్రామ దేవతలకు పూజలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామంలో వర్షాలు పడటం లేదని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సకాలంలో వర్షాలు కురవాలని ఆదివారం గ్రామ దేవతలకు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామంలో వర్షాలు పడి, పాడి పంటలు,సిరి సంపదలతో గ్రామం విరజిల్లాలని బిందెలతో తెచ్చిన నీళ్లను పోసి దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జాజుల అంజయ్య, నందిపాటి రాధా రమేష్, సురిగి నరసింహ గౌడ్, ఆకుల అనిల్, బోయ సురేష్, మునుకుంట్ల పరమేష్, నందిపాటి వెంకన్న, పోగుల సుధాకర్ రెడ్డి, నిరుడు శేఖర్, జాజుల నరేష్ గౌడ్, నందిపాటి లింగస్వామి, మాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఫాదర్స్ డే వేడుకలు



కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు, సీనియర్ మ్యాథ్స్ లెక్చరర్ సేకు రమేష్‌లు ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. తమ తండ్రి కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. తమ తండ్రికి ప్రేమతో ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే నిధులతో మోటారు పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధుల నుండి మంజూరు అయిన రూ. 3. 8 లక్షల మోటారు పైపులైను నిర్మాణం పనులను ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల బీరప్ప కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, కొరటికల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, ఎంపీటీసీ మిరియాల బీరప్ప లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు మునుగోటి దయాకర్, మాలిగ యాదయ్య, కొండ్రెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు బొడ్డు పెల్లి పార్వతమ్మ, కూరెళ్ల యాదగిరి చారి, మందుల అంజయ్య, అద్దంకి రామలింగం, గంజి ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# పాల సంఘం అధ్యక్షుడిగా ఎర్రగుంట కిష్టయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని మాసాయిపేట గ్రామ కిసాన్ పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రగుంట కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆ సంఘం జనరల్ బాడీ సమావేశం వంటేరు ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగింది. డైరెక్టర్లుగా సగ్గు కృష్ణస్వామి, పల్లపు భిక్షపతి ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి బండకింది కృష్ణ గౌడ్, మల్లేష్, కేశవరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణస్వామి, చంద్రయ్య పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వులు ధిక్కరిస్తూ ఇంటి పై దాడి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి గ్రామ పరిధిలో గల హయగ్రీవ ధ్యాన మందిరం ఆవరణలోని స్థలం పై చట్టబద్ధంగా తాము పూర్తి హక్కులు కలిగి ఉన్నాము. ఇటీవల ఆ స్థలం పై వివాదం తలెత్తడంతో తాము స్వయంగా న్యాయస్థానంను ఆశ్రయించాము. ఇందుకు సంబంధించి కోర్టు ఆడ్ - ఇంటరిమ్ ఉత్తర్వులు జారీ చేసిందని యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకులు నల్లంతీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు కుమారులు ధర్మప్రణీత్, ఫణీంద్ర తెలిపారు. కోర్టు ఉత్తర్వులను కూడా లెక్కచేయకుండా శనివారం కొంత మంది గ్రామస్తులు నోటీసు బోర్డును సైతం తొలగించి, తమ ఇంటి పై దాడి చేశారని, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఈ విషయమై ధర్మప్రణీత్, ఫణీంద్ర విలేకరులతో మాట్లాడారు. స్థల వివాదం అంశం కోర్టులో ఉందని, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందామంటే. కొంత మంది స్వార్థపరులు డబ్బుల కోసం డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

జి 4,5

# ప్రజా సంపదను దోపిడి శక్తులకు కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వం

## - పోతినేని సుదర్శన్






భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃభారదేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సహజ సంపదను ప్రజలకు సమపాలనలో పంచకుండ దోపిడి శక్తులకు కట్టబెడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు.రెండు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా చివరి రోజైన ఆదివారం జరుగుతున్న సిపిఎం పార్టీ శిక్షణ తరగతులకు ముఖ్య అతిధిగా పోతినేని సుదర్శన్ పాల్గొని మాటలాడుతు దేశవ్యాప్తంగా జనగననను చేపట్టడంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.గత 10 సంవత్సరాల పాలనలో చేసిన పనులకు ప్రజలు నమ్మక మొన్న జరిగిన ఎన్నికలలో బిజెపికి మాజార్టి సీట్లు ప్రజలు ఇవ్వలేదని అన్నారు.ప్రజలకు బిజెపి నరేంద్ర మోడి ప్రభుత్వం విశ్వాసం తగ్గుతున్నదని,అందుకు బిజెపి అనుబంద సంఘాలు అయిన సంఘ్ పరివార్ లాంటి సంఘాలు ప్రభుత్వంలో మీతిమిరిన జోక్యం ఉన్నందు వలన సరైన పరిపాలన చేయలేక దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యమేలుతున్నాయని తెల్పారు.గత రెండు పర్యాయాలు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ,అందుకు మూడవ సారి తక్కు స్దానాలలో పట్టం కట్టినారని తెల్పారు.ఇచ్చిన హామీలు ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇంత వరకు అమలు చేయలేదని, రైతు వ్యతీరేఖ 3 నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయలేదని అన్నారు.దేశంలో మోడీ అవలంబిస్తున్న విధానాలకు ప్రజలు ఉద్యమాలకు సిద్దంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, నర్సిరెడ్డి,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,జిల్లా కమీటి సభ్యులు మాయ కృష్ణ, సినపంగి స్వామి,సైదులు,క1ష్ణారెడ్డిదయ్యాల నరసింహ పాల్గోన్నారు.

## "పోలిశెట్టి ఫౌండేషన్" ఆద్వర్యంలో

# ఆర్దిక సహాయం

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ-1వ వార్డుకు చెందిన మోత్కుపల్లి యశోద మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ మరియు "పోలిశెట్టి ఫౌండేషన్"అధినేత పోలిశెట్టి అనిల్ కుమార్ యశోధ భౌతిక దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.అనంతరం తన ఫౌండేషన్ నుంచి రూ॥5వేల ఆర్దిక సహాయంను అందించారు.అదేవిధంగా భవిషత్‌లో వారికి అండగా ఉంటానని తెల్పారు.ఈ కార్యక్రమములో వస్తువుల అభినేయ కుమార్,బాలు,రాజు,బాలకృష్ణ పాల్గోన్నారు.



# అన్నదాన కార్యక్రమం విజయవంతం

## దండెంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో 50 మందికి బిర్యానీ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ట్రస్ట్ చైర్మన్ భూతం అరుణకుమారి మాట్లాడుతూ ముఖ్యంగా మద్యం వలన వయసుతో సంబంధం లేకుండా బండ్లు నడపడం వల్ల రోడ్ యాక్సిడెంట్లు జరుగుతున్నవి. మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు నుండి వచ్చే అమాయకులు బలవుతున్నారు. ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాలకే విధవరాలు అవుతున్నారు. పిల్లల భవిష్యత్ చిన్నాభిన్నమవుతుంది. ఆ ఇంటి యజమాని చనిపోవడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున ప్రభుత్వం దయవుంచి మద్యాన్ని నిషేధించాలని కోరుతూ ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉండాలని కోరారు. మనం సంపాదించే వాటిల్లో ఒకటో వంతు దానం చేస్తే మనకు రెట్టింపుగా పదివంతులు వస్తుంది. ఈ జన్మకి ఇంతకంటే ఇంకేం కావాలి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు నాకు సపోర్టుగా ఉండే నా స్నేహితులకు అశోక్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుంది. ఇంతటి సేవా భావం కలిగిన నా స్నేహితులిద్దరికీ కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో వరంగంటి సంధ్యారాణి, నాగమణి పాల్గొన్నారు.


# ఉద్యోగ దంపతులకు సన్మానం

## వర్రే వెంకటేశ్వర్లు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని విధి నిర్వహణలో ఉన్నప్పుడే పేరు ప్రతిష్టలు సాధించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నల్గొండ మండలం చందన పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన వసంత రేణుక పదవి విరమణ పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రాల సమాచార ప్రధాన కార్యదర్శి డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ బడుగు లింగ యాదవ్ లు పాల్గొని శ్యాంసుందర్ వసంత రేణుకలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆమె విధి నిర్వహణలో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎంతో కృషి చేసిందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన చాలామంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాలలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రంగాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టల్ కూడా ప్రభుత్వం భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వసంత రేణుక మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు విద్యను అందించడం జరిగిందని తోటి ఉపాధ్యాయులు, ఉన్నత విద్యాధికారుల సహకారం సలహాలు సూచనలు తీసుకోవడం జరిగిందని అన్నారు. సన్మాన కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అరుంధతి, యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, టీఎన్జీవో రాష్ట్ర నాయకుడు శ్రవణ్ కుమార్, టిపియుఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి పాపిరెడ్డి, సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి,గ్రామ ఎంపీటీసీ ఇందిరమ్మ, తాజా మాజీ సర్పంచ్. సురభి మణెమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ పాలడుగు పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు శారద,రేష్మ బేగం, కుటుంబ సభ్యులు, సత్యనారాయణ పిల్లి వసంత సత్యనారాయణ పిల్లే, మల్లేశ్వరి సంఘం, వసంతశ్రీకాంత్ యాదవ్, పల్లెబోయిన చందన, జ్యోతిర్మయి, కుమారి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారిగా పాండ్యన్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్ నగర్, గోడకొండ్ల శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారిగా పాండ్యన్ ను నియమించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం, సాయంత్రం, ధూప దీప నైవేద్యా లతో పూజా కార్యక్రమంలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అన్నారు. మాల్.వి.టి.నగర్‌లోని రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో రెండు మూడు రోజుల్లో నూతన పూజారి వస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మద్దేల కృష్ణ, కే.లక్ష్మమ్మ జంగయ్య, నారాయణ చారి, గడ్డం ఆంజనే యులు, దేరం భాస్కర్ శర్మ తదితరులు ఉన్నారు.


### శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో

# ఘనంగా ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

### వైభవంగా శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండ లం హైదరాబాద్ నాగర్జునసాగర్ హైవే పైన ఉన్న వై.పి.నగర్ శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. రెండవ రోజు ఆదివారం ఉదయం, నిత్య హెూమము ,నిత్యబలి, అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీ వారి బ్రహ్మోత్సవ కళ్యాణము, శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. వేద బ్రాహ్మణలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల నుండి గరుడోత్సవము, నంది ఉత్సవము, నిత్య పూజ, నిత్య హెూమం, నిత్య బలి నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపకులు కే.శ్రీనివాసరావు, కే.యాదమ్మ వారి కుటుంబ సభ్యులు, ట్రస్టు సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు. వందలాది మంది భక్తులకు ఈరోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### కలర్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో ఆదివారము కలర్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ హయత్ నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు, వృద్ధులకు, గ్రామ ప్రజలకు సుమారు 200 మందికి షుగర్, బిపి, రక్త పరీక్షలు, వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరము వారికి ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎన్ ఎస్ కే వాసు ,నరేష్ కుమార్, విలియం, నవీన్, గ్రామ సర్పంచ్ దుర్గం స్వప్న నరేష్, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్దానాల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి కోట గోపి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై, ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్లో నియోజకవర్గ పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని ఆశపడ్డ మోడీకి తను అనుసరించిన నిరంకుశ విధానాల ఫలితంగా బంగపాటు తప్ప లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలు సరిపడా అందుబాటులో ఉంచాలని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని అన్నారు. ఆగస్టు 15 వరకు అమలు చేస్తానన్న రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సిపిఎం మండల కార్యదర్శిలు వజ్జె శ్రీనివాస్, కల్లేపల్లి భాస్కర్ నాయకులు అంతయ్య, దేవరకొండ యాదగిరి,గడ్డం ఎల్లయ్య సావిత్ర,వసంత,జానయ్య, గుడిపాటి వెంకులు, గోవిందా చారి, ఉప్పల సోమయ్య, బ్రహ్మచారి,మీనయ్య,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాల కేంద్రం చైర్మన్‌గా పోడేటి మల్లయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం చైర్మన్‌గా పోడేటి మల్లయ్య ఆదివారం ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు నూతన చైర్మన్‌ను, పూర్వపు చైర్మన్లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ సొసైటీ బలోపేతానికి, పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ కాలనీలోని వారి నివాసం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్నకు పుష్పగుచ్ఛాలు అందజేసిన అభిమానులు, కార్యకర్తలు ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్పోరేటర్ గా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి కాలనీల సమస్యలను పరిష్కరించి కాలనీల వాసుల మన్ననలు పొందిన లక్ష్మీప్రసన్న రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజలకు మరిన్న సేవలు అందించాలని ఈ సందర్భంగా అభిమానులు ఆశాభావం వ్యక్తం చేశారు. వుబాకాంక్షలు తెలిపిన వారిలో కె.వి.ఎన్ రెడ్డి, వెంకటక్రిష్ణ, సుధీర్, ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, యువజన నాయకులు ముద్దగౌని రంజిత్‌గౌడ్, ముద్దగౌని మనీష్‌గౌడ్, పాశం శ్రీకాంత్, చిలుమర్తి శేఖర్, సందీప్‌రెడ్డి, శంకర్‌గౌడ్, బ్రహ్మయ్య, బాలు నాయక్, పాండునాయక్, సాయిసేన, శేఖర్, వినయ్, వెంకట్, గణపతి, కళ్యాణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సరస్వతి, పద్మనాయి, అమృత, స్వప్న, అంజమ్మ, మాధవి తదితరులు ఉన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా జంతువులను తరలించే వాహనాలను తనిఖీ చేసిన ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఆదివారం అత్తాపూర్ రింగ్‌రోడ్డు చౌరస్తావద్ద ఎస్.ఐ. ప్రీతిరెడ్డితోకల్సి జంతువులను తరలించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వాహనాల్లో జంతువులను తరలిస్తున్న వాటిని రోడ్డు ప్రక్కనే ఆపి వేసి,వారివద్ద జంతువుల తరలింపుకు సంబంధించి,సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారి ధృవీకరించి జారీ చేసిన ధృవీకరణ పత్రాలను చూయించిన తర్వాతనే, జంతువులను తరలించే వాహనాలను వదిలిపెట్టారు. ఈ తనిఖీల్లో జంతువులను తరలించే వారు తాము బహదూర్‌పురాలోని రాంనాస్ కమేళావద్ద వీటిని కొనుగోలు చేశామని, అక్కడ తమకు రసీదు ఇచ్చారని ఏ.సి.పి.కి విన్నవించారు. అందుకు ఆయన ఈ రసీదు ఏమాత్రం చెల్లదంటూ,వెంటనే సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారినుంచి తగిన ధృవీకరణ పత్రాన్ని తీసుకువస్తేనే జంతువులను ఇక్కడినుంచి తరలించేందుకు తగిన అనుమతి ఇస్తామని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. చివరికి జంతువులను తరలించేవారు గత్యంతరంలేక తమ వాహనాన్ని వెనుకకు తీసుకెళ్ళి,లంగర్‌హౌజ్ పోలీసులతో వారు పశు సంవర్ధక శాఖ అధికారి కార్యాలయాన్ని వెనుకకు వెళ్ళిపోవడం కనిపించింది. సోమవారం జరిగే బక్రీద్ పండుగను స్థానిక ప్రజలందరు శాంతియుతంగా,ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ప్రధాన రోడ్లమీద ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా నమాజ్ చేసి,అందరికి ఆదర్శంగా నిలివాలన్నారు. గోల్కొండ డివిజన్‌లోని గోల్కొండ,లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలకు ఏలాంటి వాఘాతం కలుగకుండా అన్ని ప్రాంతాల్లో తమ పోలీసులు విధులు నిర్వహించి,శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు. గోల్కొండ పరిసరాలు నాటినుంచి నేటివరకు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని,బక్రీద్ పండుగ తర్వాత జూలై నెల 7వ తేదినుంచి గోల్కొండ కోటలోని బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, ఈ పండుగనుకూడ ప్రశాంత వాతావరణంలో జరుపుకుని,మతసామరస్యాన్ని చాటిచెప్పాలన్నారు.

# తాగిన మైకంలో ఎస్‌ఎఫ్‌ఏ తల పగలగొట్టిన కామాటి వర్కర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : డ్యూటీకి రాకపోయినా హాజరు వేయాలంటూ.. తాగిన మైకంలో పారిశుద్ధ్య కామాటీ, ఎస్‌ఎఫ్‌ఏ తల పగలగొట్టిన సంఘటన హిమాయత్ నగర్ లో ఆదివారం జరిగింది. తోటి ఎస్‌ఎఫ్‌ఏలు తెలిపిన వివరాల ప్రకారం... స్ట్రీట్ నెంబర్ 9 లో మధ్యాహ్నం 12 : 10 గంటల ప్రాంతంలో, ఎస్‌ఎఫ్‌ఏ శ్రీనివాస్( 52) తన గ్రూపుకు చెందిన కామాటి వర్కర్ల హాజరు తీసుకుంటున్నాడు. ఈ సమయంలో వారి గ్రూపుకి చెందిన జె శివ ప్రసాద్ తాగి వచ్చి తనకు కూడా హాజరువేయాలని డిమాండ్ చేశాడు. అంతేకాకుండా ఎలక్షన్స్ సమయంలో బిఎల్‌ఓ గా చేసిన డబ్బులు సైతం తనకు రాలేదని వాదించ సాగాడు. తోటి పనివారు గొడవ వద్దంటూ వారించిన పట్టించుకోకుండా ఎస్ ఎఫ్ ఏ ద్విచక్ర వాహనానికి ఉన్న కీ నీ లాక్కొని, ఆ కీ కు ఉన్న చైన్ తో ఎస్ ఎఫ్ ఏ తల వెనుక భాగంలో బలంగా మోదాడు. దీంతో తల పగిలి తీవ్ర రక్తస్రావం జరగగా తోటి పనివారు ఎస్‌ఎఫ్‌ఏకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం నారాయణగూడ స్టేషన్ కు వెళ్లి జరిగిన ప్రమాదంపై ఫిర్యాదు చేశారు. జిహెచ్‌ఎంసి అధికారుల సూచన మేరకు ఘటనపై ఎంక్వయిరీ చేసి, కామాటి పై కేసు నమోదు చేస్తామని పోలీసు అధికారులు తెలిపినట్లు తోటి ఎస్ ఎఫ్ ఏ లు తెలిపారు. ఈ ఘటనకు కారణమైన శివప్రసాద్ గత రెండు ఏండ్లుగా వృాఎద్ధురాలైన తన తల్లి లక్ష్మీబాయికి ( 62)బదులు తను కామాటీగా పనిచేస్తున్నాడని తోటి వారు తెలిపారు.

# బీసీలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్‌ఎస్ ప్రేరేపిత కుల సంఘాలకు బుద్ధి చెబుతాం

★ కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గొంటి విక్రం యాదవ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీల కుల గణన, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల పెంపుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది అనే విషయాన్ని బీఆర్‌ఎస్ ప్రేరేపిత బీసీ సంఘాల నాయకులు గుర్తించాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణనకు జీవో నెంబర్ 26 విడుదల చేసి రూ. 150 కోట్ల నిధులను కేటాయించిన విషయాన్ని బీసీ నాయకులు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీల రిజర్వేషన్లను 33 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిన పార్టీలను వదిలి 42 శాతానికి పెంచేందుకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. బీసీ జన సమితి నేత రాజారామ్ యాదవ్ బీఆర్‌ఎస్ పార్టీ బీసీల రిజర్వేషన్లను తగ్గించినప్పుడు వారి అధినేతను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే 50% రిజర్వేషన్లపై ఉన్న సీలింగ్ సైతం ఎత్తివేస్తానన్న రాహుల్ గాంధీ హామీని గుర్తుంచుకోవాలన్నారు. బీసీలకు ద్రోహం చేసిన బీ ఆర్‌ఎస్ పార్టీ నేతల మోచేతి నీళ్లు తాగుతున్న ఈ బీసీ ద్రోహులు, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కనుక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో 42 శాతానికి బీసీల రిజర్వేషన్లు పెంపు తర్వాతనే ఎన్నికలకు వెళ్తుందని తెలిపారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ పార్టీని విమర్శించటం మాని గత 10 ఏండ్లుగా బీసీలకు ద్రోహం చేసిన బిఆర్‌ఎస్ పార్టీతో అంత కాగడాన్ని బీసీ నాయకులు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్న బీసీ నాయకులు బీసీల రిజర్వేషన్లకు గండి కొట్టిన బీ ఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ముందు టెంట్లు వేసి దీక్ష చేయాలని తెలిపారు. బీసీ కులగణను, స్థానిక సంస్థల రిజర్వేషన్ల పెంపు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని విక్రమ్ యాదవ్ స్పష్టం చేశారు. కనుక బీఆర్‌ఎస్ ప్రేరేపిత బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

## మసీదులకు గార్బేజ్ కవర్ల పంపిణీ

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పలువురు ముస్లిం పెద్దలు, నాయకులతో కలిసి కార్పొరేటర్ డివిజన్లోని పలు మసీదులకు డిస్పోజబుల్ గార్బేజ్ కవర్స్ ను అందజేశారు. కింగ్ కోటి లోని చోటి మసీద్, బగీఖానా లోని మజీద్ ఏ నూర్ మొహమ్మద్, కింగ్ కోటి మార్కెట్ పరిధిలోని బడి మజీద్, ఉస్మానియా మజీద్ లలో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. పండుగతో పాటు పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా పవిత్ర బక్రీద్ పండుగలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏ మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్, మన్సూర్ బిన్, పూర్ణ చందర్ ,బాలకిషన్ ,నదీమ్, సోహెల్, జాబ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రం కెఫెను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



దుందిగల్ మేజర్ న్యూస్ : దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ సింహపురి కాలనీలో సుమంత్, అఖిల్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చిత్రం కేఫే ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కాలాలకతీతంగా ఎటువంటి వాతావరణం లోనైనా నడిచే ఏకైక వ్యాపారం కెఫే అని, నూతన రుచులను వినియోగదారులకు అందించినప్పుడు వ్యాపారం దినదినాభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాన్యస్ కిచెన్‌ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మోర్ సూపర్ మార్కెట్ ఆపోజిట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మాన్యస్ కిచెన్ ను ఆదివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరి, ఆవుల జగన్ యాదవ్, నాయకులు, సాంబశివరెడ్డి , సాయి ముదిరాజ్, 125డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, యజమానులు సునీల్ వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏన్నికైన ఎస్.ముజీబ్‌హుస్సేనీ సత్కరించిన జిల్లా కార్యవర్గం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఏకగ్రీవంగా ఏన్నికైన సందర్భంగా టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్,జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్,కోశాధికారి ప్రేమ్,జయంతి రెడ్డి, రవి, ముజాహిద్,కె. శ్రీనివాస్, వైదిక్,బి. శంకర్,ప్రభాకర్ తదితరులుకల్సి ముజీబ్‌హుస్సేనీకి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి,తలకు పగిడి ధరింపచేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

# కూర రాజన్నను విప్లవ చరిత్ర క్షమించదు

**– సిపిఐ(ఎం.ఎల్) చంద్రవుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్. – కామ్రేడ్ ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం.**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో కామ్రేడ్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కల లాంటి ఎందరో నిరాయుదులైన విప్లవకారులపై కొనసాగించిన హత్యా రాజకీయాలు, బెదిరింపులు, బౌతిక దాడులు, రాజకీయ తప్పిదాలకు కారకుడైన జనశక్తి కూర రాజన్నను చరిత్ర క్షమించదని, విప్లవ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రవుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదర్గూడా లోని ఎన్.ఎస్.ఎస్. భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మల్లెప్రబాకర్ మాట్లాడారు. కామ్రేడ్ చంద్రవుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ విప్లవ ప్రతిఘనోద్యమం పెడదోవ పట్టి, బలహీన పడడానికి, వివిధ సంస్థల విచ్చిన్నతకు కారకుడు జనశక్తి కూర రాజన్న అని ఆరోపించారు. దోపిడీ, పీడన, అణిచివేత లేని సమసమాజ స్థాపన కొరకు వందలాది మంది కామ్రేడ్స్ తమ ఆత్మ బలిదానాలతో బలమైన సిపిఐ(ఎం.ఎల్) పార్టీగా నిర్మితం అవుతున్న క్రమంలో ఆతను అనుసరించ విప్లవ వ్యతిరేక అన్యవర్గదోరణులు భారత విప్లవాన్ని తీవ్రంగా నష్టపర్చాయని అన్నారు. నేటికీ ప్రతిఘటన పోరాటం అనేక నిర్భందాలను, ఆటుపోటులను ఎదుర్కొం టున్నదని గుర్తు చేశారు. తనను ప్రశ్నించి, వ్యతిరేకించేవాళ్ళను సాయుధ ముఠా హత్యా రాజకీయాలకు, దాడులకు గురిచేసేవారని వెల్లడించారు. పార్టీలో ముందుకు వచ్చిన ప్రజస్వామిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రాజన్న, విప్లవ వ్యతిరేకులు, అరాచకాలు, ఇన్ ఫార్మర్ల పేరిట అంతమొందించే సంస్కృాతిని పెంచి, పోషించారని అన్నారు. ఇప్పటికైన ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వర్ధంతి సందర్భ ంగా ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కామ్రేడ్ సిపిరెడ్డి లాంటివారే తను చేసిన రాజకీయ, నిర్మాణ, వ్యక్తిగత తప్పిదాలపై బహిరంగంగా ఆత్మవిమర్శ చేసుకొంటూ విమోచన పత్రికలో ప్రచురించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. అలాంటి సిపిరెడ్డికి నిజమైన వారసుడిగా నిలబడి, విప్లవ అభిమానులకు, ప్రజానీకంకు క్షమాపణలు చెప్పి, విప్లవ నిబద్ధతను చాటుకోవాలని కోరారు. ఎం.వి.ప్రసాద్, వసంతక్కలతో పాటు ఇప్పటిదాకా బౌతిక దాడులల్లో మట్టుబెట్టిన వారందరికి విప్లవ జోహార్లు అర్పించాలని, లేనియెడల కూర రాజన్నను చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఈనెల 18 నుండి 25 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగే ప్రసాదన్న, వసంతక్కల 19వ వర్ధంతి సభలను ఘనంగా నిర్వాహించాలని పిలువునిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని అంటిపెట్టుకున్న వారికి నామినేట్ పోస్టులు దక్కాలి– రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నిజాయితీ కలిగిన పార్టీ కార్యకర్తలు ఎవరు? అంటే కాంగ్రెస్ పార్టీ వారే అని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ ను కలిసి కాంగ్రెసు పార్టీని వీడకుండా 40 సంవత్సరాలుగా కష్ట కాలంలో పార్టీకి అండదండగా పనిచేసిన వారిని గుర్తించాలని, వారికే నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు. పార్టీలు మారిన వారు పదవులు రాకపోతే వెళ్లిపోతారని వారు పార్టీలో పని చేయడానికి పనికిరారని అన్నారు.వారు పదవులు కాపాడుకోవడానికి పార్టీలో పదవి కోసం వస్తారు వెళ్ళిపోతారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ పార్టీని విడిపోరని గమనించి మాలాంటి వారు చాలామంది పార్టీని పట్టుకొని చాలా కాలం నుంచి పార్టీల కొనసాగుతున్నామన్నారు. అట్టివారిని గుర్తించి చైర్మన్ , డైరెక్టర్ పదవులు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. నీతి నిజాయితీగా పనిచేస్తున్న వారి గురించి ఆలోచించి పార్టీకి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు కనీసం10 ఇవ్వాలని కోరారు.

## డాక్టర్ రావుస్ ఈఎన్ టీ వైద్యశాలలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీలోని డాక్టర్ రావుస్ ఈ ఎన్ టీ వైద్యశాలలో ఫాదర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి కాలనీ లోని డాక్టర్ రావుస్ ఈ ఎన్ టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసిన చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఫాదర్స్ డే వేడుకలు జరిగాయి . వేడుకలకు ముఖ్య అతిథులుగా వైద్యశాల చైర్మన్ డాక్టర్ జి వి ఎస్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్య రావు, డైరెక్టర్ శ్రీ రావు లు పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారులకు గిఫ్ట్ లను ( స్కూల్ బ్యాగ్, కంపాక్స్ బాక్స,లంచ్ బాక్స్, పెన్సిల్లు తో కూడిన కిట్) అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చిన్నారులు మాటలు రాకపోవడానికి ప్రధానమైన కారణం... వుట్టుకతోనే చిన్నారుల చెవిలో లోపాలు ఉండడమేనని అన్నారు. చెవికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించి అనుభవజ్ఞులైన డాక్టర్లతో శస్త్ర చికిత్స చేయిస్తే...మాటలు రాని చిన్నారులు తిరిగి మామూలు మనుషుల్లా మాట్లాడగలుగుతారని తెలిపారు. ఆ పిల్లల మొహాల్లో చిరునవ్వు కనిపిస్తుందని అన్నారు. మాటలు రాని చిన్నారులలో లోపాలను సకాలంలో గుర్తించి... సరైన శస్త్ర చికిత్సలు చేయించాలని.... వారికి బంగారు భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులను కోరారు. సమాజంలో ఎందరో చిన్నారులు మూగ చెవిటి సమస్యలతో బాధపడుతున్నారని వారందరికీ సేవ చేయాలన్న సంకల్పంతో రావు ఈ ఎన్ టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సను అందిస్తున్నామనీ తెలిపారు.ఇప్పటివరకు వైద్యశాలలో 50 మందికి పైగా పేద చిన్నారులకు ఉచితంగా అత్యాధునిక వైద్య పరికరాలతో... అనుభాగ్యులైన డాక్టర్ శ్రీ రావు పర్యవేక్షణలో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి తిరిగి మాటలు వచ్చేలా చేయడం జరిగిందన్నారు... వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స సేవ లను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు... భవిష్యత్తులో పేదలకు మరిన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# విద్యాసంస్థల దోపిడీపైనే మా పోరాటం

**ఇండియన్ నేషనల్ యువ జన పార్టీ జాతీయ అధ్యక్షుడు క్రాంతి కుమార్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విద్య దౌర్భాగ్య పరిస్థితిలో ఉందని.. విద్యాసంస్థలను రౌడీలు నడువుతున్నారని వారి దోపిడీపైనే మా పోరాటం ఉంటుందని ఇండియన్ నేషనల్ యువ జన పార్టీ జాతీయ అధ్యక్షులు క్రాంతి కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విద్యార్థుల సమస్యలు, ప్రజల గొంతుక అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కునాల్ యాదవ్, జాతీయ కోశాధికారి ప్రవీణ్ రెడ్డి, తెలంగాణ సభ్యులు రోహిత్ బజాజ్, ప్రధాన కార్యదర్శి హర్ష లతో కలిసి ఆయన మాట్లాడారు.. లక్షల ఫీజులు చెల్లించిన విద్యాసంస్థల్లో వసతులు కరువవుతున్నాయని అన్నారు. ఆడపిల్లలు వాష్రూమ్స్ లేక అవస్థలు పడుతున్న విద్యాశాఖ కండ్లు మూసుకోవడం సిగ్గుచేటు అన్నారు. నారాయణ, చైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలు వింత రోగాలు, ఆత్మహత్యలతో జీవితాలను అంతం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అవినీతిమయమైన వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు తమతో కలిసి రావాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి 8 డిమాండ్లతో కూడిన పత్రాన్ని విడుదల చేశారు. ప్రతి ఆదివారం అన్ని విద్యాసంస్థలు బందు ఉండాలని, ఆడపిల్లలకు వాష్రూమ్స్ శానిటరీ నాప్కిన్స్ ఏర్పాటు, ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు మాత్రమే విద్యాసంస్థ పని చేయాలి, విద్యార్థులను శిక్షించిన యాజమాన్యంపై 48 గంటల్లో చర్యలు తీసుకోవాలి, ప్రతి కాలేజీలో ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ ఉండాలి, ప్రతి కాలేజ్ బయట నోటీస్ బోర్డ్ దానిపై విద్యార్థుల సంఖ్య, అధ్యాపకుల పేర్లు ఉండాలి, టీచర్లకు విద్యాబోధన తప్ప ఇతర పనులు చెప్పకూడదు, హాలిడేస్ అందరికీ ఉండాలని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ డిమాండ్లను తెలియపరచనున్నామని క్రాంతి కుమార్ స్పష్టం చేశారు.

## ‘నామస్మరణం–మోక్షదాయకం’ గ్రంథావిష్కరణ నేడు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : డాక్టర్ బి.రామాచార్యులు రచించిన ‘నామస్మరణం –మోక్షదాయకం’గ్రంథావిష్కరణ సభ నేడు 17సోమవారం ఉదయం 10గం.లకు డా.కేవీరమణాచారి క్యాంపు ఆఫీసు,శాంతి నగర్లో నిర్వహించనున్నారు. డా.కేవీరమణాచారి, కసిరెడ్డి వెంకటరెడ్డి,డా.వెనిగళ్ళ రాంబాబు అతిథులుగా హాజరవుతు న్నారు. సాధనసాహితీస్రవంతి అధ్యక్షులు సాధననరసింహాచార్య,కార్యదర్శి శంభుని కుమార్ ఈమేరకు ఓ ప్రకటనలో తెలిపారు.సాధన సాహితీస్రవంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## కవి చంద్రుడు జస్టిస్ చంద్రకుమార్!



ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్న్యూస్ఃరిటైర్డ్ జస్టిస్ ‘నీకు మాకు ఆదర్శం’కవిత్వాన్ని రాసారు. కవితాత్మకకు పంక్తులు ఉదాహరణ యోగ్యం గా ఉన్నాయి.సా మాజికస్పృహతో కూడిన కవిత్వాన్ని జస్టిస్ రాసారు.సత్యధర్మవిదిత కవిత్వం మార్గనిర్దేశం చేస్తున్నాయి.ఇది హృదయవాధ కవిత్వం.ధర్మానికి, న్యాయానికి దగ్గరగా ఉండే మేధావి చంద్రకుమార్. మచ్చలేని చంద్రుడు ఈ జస్టిస్ .గొప్పవ్యక్తిత్వం కురిసిన ఈ కవిత్వం గొప్పగా ఉంది.ఆధునిక సమాజానికి పట్టిన రుగ్మతలనునిర్మూలించేందుకు ఈ కవిత్వం ప్రేరణగా నిలుస్తుంది.92పేజీల్లో మొత్తం 42 కవితలు ఉన్నాయి ఈ పుస్తకంలో. కవిత్వంతో పాటు చిత్రాలు కూడా వేయించడం బావుంది.లౌక్యం తెలిసిన తెలివైన వాళ్ళపై కవి ఆగ్రహం వ్యక్తం చేసాడు సున్నితంగా(91).ముక్కోటి దేవతలు ఒక్కటై తళుక్కున మెరిసినట్లు పాపల చిరునవ్వును అభివర్ణించారు ఈ కవి(పే79).గాంధీమార్గం వదిలి బ్రాందీ మార్గం పడుతున్న సమాజంపై వ్యంగాస్త్రాలు సంధించారు కవి(పే59). ఆడంబరాలు వేషభాషలపై కవి తన తిరస్కారాన్ని ధ్వజమెత్తాడు(పే40).ఎన్నాళ్ళీఅవినీతి?అంటూ ప్రశ్నిస్తున్నాడు కవి సామాజిక బాద్యతతతో!(29).కవి సున్నితంగా, అధిక్షేపమార్గంలో రాసిన కవిత్వం ఆలోచింపచేసేదిగా, నేరుగా గుండెను తాకేలా ఉందనడంలో సందేహంలేదు!

# నాణ్యమైన విద్యను మీరు అందించడం

## మౌలిక వసతులను నేను కల్పిస్తాను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





అడవిదేవులపల్లి మేజర్ న్యూస్‌: ఆదివారం నాడు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ఎస్పీ కన్వెన్షన్ నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అత్యధికంగా పాల్గొన్న మిర్యాలగూడ నియోజకవర్గ ప్రభుత్వ ఉపాధ్యాయులు, ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు అల్లుబెల్లి నర్సిరెడ్డి మాజీ ఎంఎల్‌సి పూల రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేను ఈ పదవి కాలం అంతా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధిపైనే దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రానున్న రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ కార్పోరేట్ స్కూల్స్‌కి పోటీగా ఉండాలి, దానికి మీ ఉపాధ్యాయుల సహకారం చాలా అవసరం.. ప్రభుత్వ ఉపాధ్యాయులు అంటే ప్రైవేట్ ఉపాధ్యాయుల కంటే కూడా ఎక్కువ విద్య అర్హతలు, నైపుణ్యం కలిగి ఉంటారు. కావున మీరు విద్యార్థులపై ప్రత్యేక శ్ర ద్ధ పెడితే నాణ్యమైన విద్యని అందించగలము అని అన్నారు. మౌలిక వసతులు కల్పించే బాధ్యత నాకు ఇవ్వండి అన్నారు. అన ంతరం 10/10 మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఆర్‌టియు, టిఎస్‌యుటిఎఫ్ ఇతర ఉపాధ్యాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఏఆర్ ఆటో మొబైల్ షాపును ప్రారంభించిన రవీంద్ర కుమార్



దేవరకొండ మేజర్ న్యూస్‌: దేవరకొండ పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ ఆటో మొబైల్ షాప్‌ను బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యవత స్వయం శక్తితో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. యువత చేతులలో దేశ భవిష్యత్ ఉందని ఆయన అన్నారు. యువతకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు, ఉప్పుగంటి ప్రశాంత్ రావు, రాఘవాచారి, దొంతినేని యాదగిరి రావు, సూరి, కడారి సైదులు, అబ్దుల్లా షాప్ ఓనర్ కాలం జాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో సేవలు అందించేందకు ఆధునిక సౌకర్యాలతో త్రిపుర ఇన్ను నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు భవనాల సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వాహకులు వేనే పల్లి లక్ష్మణరావు, గోన విష్ణువర్ధన్ రావు లను అభినందించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా నిర్మించిన త్రిపుర ఇన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు. అదేవిధంగా త్రిపుర ఇన్ నిర్వహకులు మాట్లాడుతూ పట్టణానికి దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే వ్యాపారస్తులు, రాజకీయ ప్రముఖులు, వీఐపీలు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు బస చేయడానికి విలాసవంతమైన సౌకర్యాలతో నిర్మించడం జరిగిందన్నారు. ఎగ్జిక్యూటివ్ రూమ్స్, డీలక్స్ రూమ్స్, డీలక్స్ ప్లస్ రూమ్స్ ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. అదేవిధంగా 24 గంటల పవర్ బ్యాక్అప్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని, ఈ సౌకర్యాలను వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేనేపల్లి చందర్రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, స్థానిక కౌన్సిలర్ ఊటుకూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, రావిరాల వెంకటేశ్వర్లు, మాదగోని శ్రీనివాస్ గౌడ్, జగన్మోహన్రావు, పాండురంగారావు, వేనేపల్లి సాత్విర్రావు తదితరులు పాల్గొన్నారు.

# శాలిగౌరారం ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల

## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సామేలు





శాలిగౌరారం మేజర్ న్యూస్‌: జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టులో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నీటిని ఖరీఫ్ సీజన్‌కు గాను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుతో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నీటిని విడుదల చేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో స్థానిక పార్లమెంటు సభ్యులు చామల కిర ణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మందులసామేలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ శాలిగౌరారం ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు వీటిని విడుదల చేశామని రైతులు పండించే ప్రతి పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని అన్నారు. ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రాజెక్టులో బోటింగ్ సిట్టం తీసుకువచ్చేందుకు ఎంపీగా ఎమ్మెల్యేగా సమన్వయంతో పనిచేసే కృషి చేస్తామని తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లు చేసిన తప్పిదాలన సరిచేయాలని, ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా 73 వేల మెజరిటీతో తుంగుతుర్తి నియోజకవర్గ ప్రజలను నన్ను ఆశీర్వదించారని తుంగతుర్తి ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఎర్ర రణిల యాదగిరి, ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమరం రెడ్డి, అన్నెబోయిన సుధాకర్, గూని వెంకటయ్య గోదల నరేందర్ రెడ్డి, చామల వెంకటరమణారెడ్డి, చాడ సురేష్ రెడ్డి, చామల మహేందర్‌రెడ్డి, దండ అశోక్ రెడ్డి, వేముల గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి

## ఆలయంలో నిత్యారాధనలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం 3గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 89,65,064.

